

మద్దూరు: లద్నూర్‌లో సీతారాముల కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకుడు కొడకండ్ల రాధాకృష్ణశర్మ

ధూళిమిట్ట: బింగాపూర్‌లో సీతారాముల కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకుడు తిగుళ్ల రామ్మూర్తిశర్మ

గజ్వేల్ మండలం దిలాల్‌పూర్ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి దంపతులు, వంటేరు ప్రతాప్‌రెడ్డి

సిద్దిపేటరూరల్ :చింతమడకలో సీతారాముల కల్యాణం

అక్కన్నపేట: సీతారాముల కల్యాణానికి హాజరైన గ్రామస్తులు

కల్యాణం..కమనీయం

జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామనామస్మరణ మార్మోగింది.పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. శ్రీరాముడు,సీతమ్మకు అంగరంగ వైభవంగా కల్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఏప్రిల్ 17

రాయపోల్ : దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్‌లో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న సుభాష్‌రెడ్డి దంపతులు

కొండపాక(కుకునూరుపల్లి): దుద్దెడలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న నాయకులు

కొమురవెల్లి: గురువన్నపేటలోని భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో శ్రీరాముని పాదాలు కడుగుతున్న భక్తులు

మిరుదొడ్డిలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

మిరుదొడ్డి: పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న పురోహితులు

వర్గల్ : పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఈవో అన్నపూర్ణ



చేర్యాల: కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలోని హనుమాన్ ఆలయంలో సీతారామ కల్యాణోత్సవం నిర్వహిస్తున్న చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి

సిద్దిపేట: పట్టణంలోని 15వ వార్డు గాడిచర్లపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం

హుస్నాబాద్‌టౌన్: స్థానిక గోదాంగడ్డ హనుమాన్ ఆలయం వద్ద శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షిస్తున్న భక్తులు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వానం

హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కుల సంఘాల ప్రతినిధులు

సిద్దిపేట, ఏప్రిల్ 17 : సిద్దిపేట నియోజకవర్గంలో వివిధ ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వానపత్రికలు అందజేశారు. చిన్నకోడూరు మండలం గంగాపూర్‌లో పెద్దమ్మ జాతర, చిన్నకోడూరు మండల కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం ఉత్సవాలు, రామునిపట్ల రేణుకాఎల్లమ్మ ఉత్సవాలు, రామన్నపల్లి ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు, సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్‌లోని రేణుకాఎల్లమ్మ ఉత్సవాలు, సీతారామచంద్రస్వామి కల్యాణానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావును కుల సంఘాలు, ఆలయాల ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.

పండరీనాథ్‌కు పరామర్శ

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 17 : అనారోగ్యం బారినపడి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, ఆధ్యాత్మిక సేవాతత్పరుడు కూర పండరీనాథ్‌ను మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పండరీనాథ్‌ను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పండరీనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

రాములోరి కల్యాణం

హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌లోని శివాజీనగర్ దాసాంజనేయస్వామి ఆలయ ఆవరణలో జరిగిన రాములోరి కల్యాణోత్సవంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఏప్రిల్ 17: హుస్నాబాద్ పట్టణంతో పాటు డివిజన్‌లోని అన్ని మండలాల్లో రాములోరి కల్యాణం కన్నుల పండువలా జరిగింది. బుధవారం ఉదయం నుంచే రామాలయాలతో పాటు హనుమాన్ తదితర దేవాలయాల వద్ద కల్యాణ వేదికలు సిద్ధం చేశారు. మధ్యాహ్నం వరకు కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. హుస్నాబాద్ పట్టణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు శివాజీనగర్, గోదాంగడ్డ హనుమాన్ దేవాలయాలు, వైశ్యభవన్, సాయిబాబా దేవాలయంలో కల్యాణోత్సవం జరిగింది.స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాములోరి కల్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కల్యాణోత్సవంలో చిన్నారుల కూచిపూడి, భరత నాట్యాలు అలరించాయి. ఉత్సవ విగ్రహాల ఊరేగింపు డప్పుల చప్పుళ్లు, భజనలు, నృత్యాల మధ్య ఘనంగా జరిగాయి. ఆయా కల్యాణ వేడుకలకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డితో జడ్పీటీసీ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాక, ఏప్రిల్ 17: దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామమైన దుబ్బాక మండలం పోతారంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగానిర్వహించారు. 22 సంవత్సరాలుగా ఎమ్మెల్యే దంపతులు ' సీతారాముల కల్యాణ' వేడుకలను నిర్వహిస్తున్నారు. ఎ మ్మెల్యే ఇంట్లో నుంచి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆలయం వద్దకు తీసుకువచ్చా రు. ఈ సందర్భంగా గ్రామస్తులు జై శ్రీరా మ్ అంటూ నినాదాలు చేశారు.ఎమ్మెల్యే సతీమణి మంజులత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం హనుమాన్ ఆలయంలో నిర్వహించిన యాగంలో పాల్గొన్నారు. ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డి, జడ్పీటీసీ రవీందర్‌రెడ్డి , నాయకులు రొట్టే రాజమౌళి, యాదగిరి, కొత్త కిషన్‌రెడ్డి, బాలకిషన్‌గౌడ్, అంజిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

25కోట్ల రామనామాలతో అభిషేకం

సీతారాములకు అభిషేకం చేస్తున్న రామరాజు

గజ్వేల్, ఏప్రిల్ 17: గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాములకు 25కోట్ల లిఖిత రామనామాలతో అభిషేకం చేశారు. అద్దాల మందిరం వద్ద భజనలు చేస్తూ అభిషేకం నిర్వహించారు.

కఠినంగా శిక్షించాలి

మిరుదొడ్డి, ఏప్రిల్ 17 : బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అవమాన పర్చిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ పోలీసు రాజు డిమాండ్ చేశారు. ఈ నెల 16వ తేదీన కాసులాబాద్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం రథాన్ని ఆపి రంగనమైన యాదగిరి, అతడి తల్లి లక్ష్మి, భార్య లక్ష్మి వెంకట్రామిరెడ్డి చిత్రపటానికి చెప్పుల దండ వేయడానికి నిరసిస్తూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు మిరుదొడ్డిలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో కలెక్టర్‌గా ఉన్న సమయంలో వెంకట్రామిరెడ్డి చట్ట బద్ధంగా విధులు నిర్వహిస్తే జీర్ణించుకోలేని యాదగిరి ఇలాంటి చర్యలకు దిగుతున్నాడని ఆరోపించారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్లు బాపురెడ్డి, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు సూకురి లింగం, తీపిరెడ్డి దుర్గారెడ్డి, సల్లూరి మల్లేశం, ధర్మారం మల్లయ్య గొట్టం మల్లేశం పాల్గొన్నారు.

శిశుమందిర్‌లో సువర్ణ ప్రాసన

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 17 : సిద్దిపేట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో చిన్నారులకు బుధవారం సువర్ణ ప్రాసన సంస్కారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ బాలచంద్రం ఆరు నెలల నుంచి 12 ఏండ్ల పిల్లలందరికీ మేధోశక్తి పెంచడానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి తదితర ప్రయోజనాలు చేకూరడానికి ఈ సువర్ణ ప్రాసన సంస్కారం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ప్రతినిధులు వైకుంఠం, కృష్ణమూర్తి, ఆత్మరాములు,రామచంద్రం పాల్గొన్నారు.

ఉధృతమవుతున్న పోస్టుకార్డు ఉద్యమం

- ఎన్నికల సాకుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నమని రైతుల ఆగ్రహం
- కేంద్రాన్ని, ఎన్నికల సంఘాన్ని ఒప్పించి రూ.2 లక్షలు మాఫీ చేయించాలని డిమాండ్

హామీలు అమలు చేయాలని పోస్టుకార్డులతో రాఘవాపూర్ రైతులు

సిద్దిపేటరూరల్, ఏప్రిల్17: కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైన పోస్టుకార్డు ఉద్యమం ఉధృతమవుతోంది. ఎన్నికలు వచ్చాయని, కోడ్ ఉందనే సాకుతో కర్షకులను మోసం చేయాలని చూస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలంలోని తోర్నాల, రాఘవాపూర్ గ్రామాల్లో పోస్టు కార్డు ఉద్యమం కొనసాగింది. తోర్నాలలో 105 మంది రైతులు, రాఘవాపూర్‌లో సుమారు 60 మంది రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని వాటిని తక్షణమే పరిష్కరించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పోస్ట్ ద్వారా కార్డులను సీఎం రేవంత్‌రెడ్డికి పంపారు. 'ఒడ్డు చేరకు ముందు ఓడ మల్లన్న.. ఒడ్డు చేరిన తర్వాత బోడి మల్లన్న' అనే చందంగా సీఎం, మంత్రుల తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బంధు రూ.15 వేలు, 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తామని రైతులకు హామీ ఇచ్చారని దాన్ని తూచ తప్పకుండా అమలు చేసి రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నిజాయితీని చాటుకోవాలని కంతుల రాజు కోరారు. రాఘవాపూర్‌లో రైతులకు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్, ఎంపీపీ గన్నమనేని రామచందర్‌రావు, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార తిరుపతి, బీఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు గ్యార సురేశ్, మాజీ ఉపసర్పంచ్ పుల్లూరి లక్ష్మి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ సంపంగి తిరుపతి మద్దతు తెలిపారు. తోర్నాలలో వైస్ ఎంపీపీ యాదగిరి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోపీనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్, పీఏసీఎస్ డైరెక్టర్ పరమేశ్వర్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు ప్రవీణ్, చందు, శ్రీకాంత్, బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ తోర్నాల గ్రామశాఖ అధ్యక్షుడు కనకట్ల రవీందర్ రైతులకు మద్దతు ప్రకటించారు.

వెంకట్రామిరెడ్డి దంపతులకు సన్మానం

వెంకట్రామిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న నాయకులు

గజ్వేల్, ఏప్రిల్ 17: గజ్వేల్‌కు వచ్చిన మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి దంపతులను బుధవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆయన నివాసంలో శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సాంద్రానంద ఆశ్రమంలో..

కొమురవెల్లి, ఏప్రిల్ 17 : కొమురవెల్లి మండలంలోని మర్రిముచ్చాల గ్రామంలోని సాంద్రానంద ఆశ్రమంలో బుధవారం శ్రీరామనవమిని పురస్కరించుకొని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి.వెంకట్రామిరెడ్డి-ప్రణీతారెడ్డి దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

పూజలు చేస్తున్న వెంకట్రామిరెడ్డి దంపతులు

ఆలయానికి రూ.2 లక్షల విరాళం

నంగునూరు, ఏప్రిల్ 17: మండలంలోని జేపీ తండాలో బుధవారం నూతనంగా నిర్మిస్తున్న శ్రీదుర్గా వీరాంజనేయ స్వామి ఆలయానికి మహేంద్ర గ్రూప్ ఆఫ్ చైర్మన్ తడిసిన ప్రశాంత్ రెడ్డి రూ.2 లక్షలు విరాళం అందించారు. ఈ మేరకు జేపీ తండా వాసులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భిక్షపతి, కమిటీ సభ్యులు లక్ష్మణ్, వీరానాయక్, సంపత్, రమేశ్ పాల్గొన్నారు.

ప్రశాంత్ రెడ్డితో కమిటీ సభ్యులు

తప్పడు ప్రచారాన్ని నమ్మొద్దు

గజ్వేల్‌లో ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి,ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 17: గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. పదేండ్ల కేసీఆర్ హయాంలో ఏ ఒక్క రోజు కూడా కరెంట్ సమస్య రానివ్వలేదని, రైతులు సాగుచేసి వరి పంటలు ఎండిపోలేదన్నారు. కానీ, నేడు రైతుల వరిపంటలు ఎండిపోతుంటే దుఃఖం వస్తుందని, తాగు, సాగు నీటిని అందించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. నల్లదనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామని చెప్పిన మోదీ ఆఊసే ఎత్తడం లేదన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజామౌళి, జడ్పీటీసీ మల్లేశం, పట్టణ అధ్యక్షుడు నవీజ్‌మీరా, కౌన్సిలర్లు చందు, శ్రీనివాస్, బాలమణి, నేతలు కృష్ణారెడ్డి, రాజు, కిషన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, రవీందర్, స్వామిచారి, అహ్మద్, రఫీ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి మాటలను నమ్మరు

గజ్వేల్, ఏప్రిల్ 17: సీఎం రేవంత్‌రెడ్డి మాటలను మాదిగలు నమ్మే పరిస్థితి దాటిపోయిందని, మాదిగలకు సమాధానం చెప్పలేక అబద్ధాలు ఆడుతున్నాడని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణ అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్కసీటు కూడా ఇవ్వకుండా వర్గీకరణ చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. రెడ్డిలకు ఇచ్చిన పదవులు ఎన్ని, మాదిగలకు ఇచ్చిన పదవులు ఎన్ని అని ప్రశ్నించారు. మంద కృష్ణకు ఇచ్చిన బెయిల్‌కు రేవంత్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలను దూరం చేసిన చరిత్ర రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సమావేశంలో నాయకులు మైస రాములు, పరశురాములు, శ్రీహరి, రమేశ్, ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

లద్నూర్‌లో తడిసిన ధాన్యం వద్ద రైతులు

వర్షానికి తడిసిన ధాన్యం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్17: మద్దూరు మండలంలోని లద్నూర్‌లో బుధవారం సాయంత్రం సుమారు అరగంట పాటు మోస్తరుగా వర్షం పడింది. అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో ఆరబెట్టిన ధాన్యం తడిసింది. కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లు లేక ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలి

గజ్వేల్, ఏప్రిల్ 17: సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టడంతో వాసవిక్లబ్ ముందుండాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వాసవిక్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్‌గుప్తా, కిరణా వర్తకసంఘం అధ్యక్షుడు సిద్ధి భిక్షపతి, నవీన్, వెంకటేశ్, గోలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బెజ్జంకిలో బీఆర్ఎస్ సభ

బెజ్జంకి, ఏప్రిల్ 17: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి కోరారు. ఈ సభకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరుకానున్నట్లు వివరించారు. సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, రైతులు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

సీపీఎం అభ్యర్థి నామినేషన్‌కు తరలిరావాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 17 : భువనగిరిలో రేపు సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ నామినేషన్ వేసే కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని ఆపార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలపై ప్రశ్నించే గొంతుక సీపీఎం అని అన్నారు. సీపీఎం నాయకులు బి.కృష్ణారెడ్డి, తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, నీల భిక్షపతి, తాడూరి మల్లేశ్, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.